విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల  శనివారం 14 డిసెంబర్ 2024  పేజీలు : 4 వెల : 2.00


## డీజిల్ ఆటోలు ఔటర్ దాటాల్సిందే
## సీఎం ఆదేశాలతో ఆర్టీఏ కార్యాచరణ




సిటీలో కాలుష్యం వెదజల్లుతున్న డీజిల్ఆటోలను ఔటర్?రింగ్‌రోడ్అవతలకు తరలించాలంటూ సీఎం ఆదేశించడంతో ఆ ఏర్పాట్లలో ఆర్టీఏ అధికారులు నిమగ్నమయ్యారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్?ఢిల్లీ మాదిరిగా కాలుష్యం బారిన పడకుండా డీజిల్వాహనాలను తగ్గించే పనిలో పడ్డారు. అలాగే ఎలక్ట్రిక్?వాహనాలను ప్రోత్సహించాలని సంకల్పించారు. ఈ నేపథ్యంలో సిటీలోని డీజిల్ఆటోలతో పాటు ఇతర జిల్లాల నుంచి ఇక్కడ నడుస్తున్న ఆటోల లెక్కలు తీస్తున్నారు. హైదరాబాద్‌లో 22 ఏండ్లుగా డీజిల్ ఆటోలపై నిషేధం ఉన్నా రోజు రోజుకూ వాటి సంఖ్య పెరుగుతూనే ఉంది. కొందరు ఇతర జిల్లాల్లో ఆటోలు కొని నగరానికి తీసుకువచ్చి నడుపుతున్నారు. దీనిపై అధికారులకు ఇంతకుముందే సమాచారం ఉన్నా పట్టించుకోలేదు. ఇప్పుడు సీఎం ఆదేశించడంతో యాక్షన్?కు సిద్ధమవుతున్నారు.కాలం చెల్లిన ఆటోలు 2 వేలు.. గ్రేటర్?లో అన్ని ఆటోలు కలిపి1.10 లక్షల వరకు ఉన్నాయి. 2002లో ఆటోలపై నిషేధం విధించే నాటికి 50 వేల నుంచి 60 వేల వరకు మాత్రమే ఉండగా, వివిధ సందర్భాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఉపాధి కోసం 25 వేల ఆటోలకు పర్మిషన్ఇచ్చారు. మిగిలినవన్నీ ఇతర జిల్లాల నుంచి వచ్చి దొడ్డిదారిన తిరుగుతున్నవేనని తేల్చారు. ఇందులో డీజిల్ ఆటోలు 15వేలకుపైగానే ఉంటాయని అధికారులు అంటున్నారు. 15 ఏండ్లు దాటిన ఆటోలు రెండు వేలలోపు ఉంటాయి. వీటన్నింటినీ ఔటర్?దాటించాలన్న లక్ష్యంతోనే అధికారులు పని చేస్తున్నారు.

## 101 సెంటర్లలో గ్రూప్-2 ఎగ్జామ్స్
## పరీక్ష రాయనున్న 48,011 మంది అభ్యర్థులు




గ్రూప్-2 ఎగ్జామ్స్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్? దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లోని శంకర్ జీ హాల్?లో గ్రూప్2 నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, స్ట్రాంగ్ రూమ్, జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్లు, డీఓ, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ తో కోఆర్డినేషన్?మీటింగ్?నిర్వహించారు.కలెక్టర్?మాట్లాడుతూ.. జిల్లాలో 48,011 మంది అభ్యర్థులు గ్రూప్-2 రాయనున్నారని, 101 ఎగ్జామ్?సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 27 కేంద్రాలను కేటాయించామన్నారు. రెవెన్యూ అడిషనల్ డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ ఈ.వెంకటాచారి ఏర్పాట్లను వివరించారు.

## వేములవాడ పట్టణంలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్



**-ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపిన విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ..**

**వేములవాడ డిసెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసును కలిసి పట్టణంలో గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇటీవల కాలంలో చేస్తున్న అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ చౌరస్తాలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసుకు ధన్యవాదాలు తెలిపిన విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ సభ్యులు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, గుండా థామస్, సంటి అంజిబాబు, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, పిట్టల సతీష్, గుర్రం అశోక్, బత్తుల కమలాకర్, సిరిగిరి శ్రీకాంత్ చర్ల బాలు, జింక శ్రీనివాస్, చర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్కీం కోసం టోల్ ఫ్రీ నెంబర్ కలెక్టర్ ప్రావీణ్య




ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేయడం, ఫిర్యాదుల స్వీకరణ కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ 1800 425115ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఈ నెల16వ తేదీ నుంచి అన్ని పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూం జిల్లా నోడల్ అధికారులు శ్రీనివాసులు, మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజినీర్ రమాదేవి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 14 నుంచి అమలయ్యే నూతన డైట్, కాస్మోటిక్ చార్జీలపై జిల్లాలోని ప్రతి గురుకుల హాస్టల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని చెప్పారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి హాస్టల్ లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మీసేవలో 9 కొత్త సర్వీసులు ప్రారంభం మేనేజర్ దేవేందర్




మీ సేవ సర్వీసు ద్వారా జిల్లాలోని ప్రజలందరికీ కొత్తగా 9 రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు.గురువారం ములుగులోని మీ సేవా కేంద్రాల్లో వినియోగదారులకు నూతన సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈడీఎం దేవేందర్? మాట్లాడుతూ.. కొత్తగా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి 6 రకాల సర్వీసులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి 2 రకాల సర్వీసులు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజెన్ డిపార్ట్మెంట్ నుంచి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయన్నారు. గ్యాప్ సర్టిఫికెట్, నేమ్ చేంజ్ అఫ్ సిటిజన్, లోకల్ క్యాండిడేట్ సర్టిఫికెట్, మైనారిటీ సర్టిఫి కెట్, ఆదాయం, కులం సర్టిఫికెట్ రెన్యువల్, క్రిమిలేయర్, నాన్- క్రిమిలేయర్ సర్టిపికెట్, సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ మానిటరింగ్ సిస్టం అప్లికేషన్, తదితర సేవలను అందించనున్నారన్నారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు ఎలాంటి తప్పులు లేకుండా అప్లికేషన్? చేయాలని సూచించారు.

## మార్చి 3 నుంచి ఇంటర్ పరీక్షలు




రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లపై ఇంటర్ బోర్డు దృష్టి సారించింది. మార్చి మొదటివారంలో పరీక్షలు ప్రారంభించాలని నిర్ణయించింది.మార్చి మూడో తేదీ నుంచి ఎగ్జామ్స్? నిర్వహించాలని యోచిస్తున్నది. దీనికి అనుగుణంగా అధికారులు షెడ్యూల్ రెడీ చేస్తున్నట్టు తెలుస్తున్నది. మార్చి నెలాఖరులోగా ఈ పరీక్షలు పూర్తికానున్నాయి. మరోపక్క ఫిబ్రవరి ఫస్ట్ వీక్?లో ప్రాక్టీకల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల షెడ్యూల్?కూడా తయారు చేస్తున్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాసేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే ఏపీ రాష్ట్రానికి సంబంధించిన ఇంటర్, టెన్త్ పబ్లిక్ పరీక్షల తేదీలు ఖరారయ్యాయి. దీంతో తెలంగాణ విద్యాశాఖ అధికారులు కూడా త్వరలోనే షెడ్యూల్ రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## భార్యను ఓదార్చి తండ్రికి ధైర్యం చెప్పి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అల్లు అర్జున్




సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న సమయంలో హైడ్రామా చోటుచేసుకుంది. చిక్కడపల్లి పోలీసులు నేరుగా అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు.ఆ సమయంలో అల్లు అర్జున్, అతని భార్య స్నేహ ఇంట్లో ఉన్నారు. అల్లు అర్జున్ కాఫీ తాగుతుండగా పోలీసులు ఆయనకు విషయం చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు రాక తప్పదని స్పష్టం చేశారు. పోలీసులు చెప్పిన మాటతో అల్లు అర్జున్ భార్య స్నేహకు కాసేపు ఏం తోచలేదు.అల్లు అర్జున్ వైపు చూస్తూ ముభావంగా కనిపించింది. తన భర్తను అరెస్ట్ చేస్తున్నారని అర్థం కావడంతో భావోద్వేగానికి లోనైంది. ఆ సమయంలో తన భార్యను అల్లు అర్జున్ ఓదార్చాడు. ఏం భయపడాల్సిన పని లేదని, తాను తిరిగి వస్తానని చెప్పాడు. దగ్గరికి తీసుకుని ఓదార్చే ప్రయత్నం చేశాడు. తన తండ్రి అల్లు అరవింద్ కు కూడా ధైర్యం చెప్పాడు. అదుపులోకి తీసుకున్న సమయంలో అల్లు అర్జున్ చేతిలో కాఫీ కప్పుతో కనిపించాడు.అల్లు అర్జున్ అరెస్ట్ సమయంలో అతని ఇంట్లో ఎమోషనల్ సీన్ నడిచింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అదుపులోకి తీసుకోవటానికి ఇంటికి వచ్చిన పోలీసుల సమయంలో ఇంట్లో వాళ్లు ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. ఈ సమయంలో అల్లు అర్జున్ మాటలు.. ఆయన చేసిన వ్యాఖ్యలు వీడియోలో స్పష్టంగా కనిపించాయి. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు.. పోలీస్ వాహనంలోనే వెళ్లే సమయంలో.తండ్రి అల్లు అరవింద్?తో మాట్లాడారు. "నేను కూడా వస్తాను అంటే.. ఇది నా గురించి.నా కేసు.నేను చూసుకుంటాలే.ఎందుకు భయం" అంటూ తండ్రికి బన్నీ ధైర్యం చెప్పారు. అల్లు అరవింద్ అయినప్పటికీ పోలీస్ వాహనంలో ఎక్కగా ఆ వాహనం నుంచి దింపేసి అక్కర్లేదని, తాను చూసుకుంటానని బన్నీ చెప్పాడు.

## ఇటీవల మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ లో ఇటీవల మరణించిన ,కోడం రాజవ్వ,కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , గుడిసె దేవరాజు,దత్తు,రవి తదితరులు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యాకమషన్ ఆదేశాల



**–గంభీరావుపేట డిసెంబర్ 13 మన వార్త( ప్రతినిధి )**
మేరకు సోమవారం తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాలలో అన్నిరకాల సౌకర్యాలు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారాని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థులను ఇక నుండి కళాశాలకి క్రమం తప్పకుండా పంపించాలని, తల్లిదండ్రులకి తెలియజేశారు, తల్లి దండ్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని, కళాశాల నుంచి ఇంటికి వచ్చాక హోరీమ్ వర్క్ చేసేలా చూడాలని అలాగే ఇంటి వద్ద చదివించాలని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్, గజానంద్, లింగం,పాపారావ్,కవిత,సంతోష, భానుప్రకాష్, రాజు పాల్గొన్నారు.

## రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ డీలర్స్ కి మీటింగ్



**,గంభీరావుపేట డిసెంబర్ 13 మన వార్త( ప్రతినిధి )**
మండలంలో గల ఫెర్టిలైజర్ డీలర్స్ కి మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డీలర్స్ వారి స్టాక్ రిజిస్టర్ వివరాలు సక్రమంగా నిర్వహించుకోవాలని రైతులకు అవసరమైన ఎరువులు యూరియా డి ఎ పి అందుబాటులో ఉంచుకోగలరని ఎరువుల విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు రైతులకు కలగజేయకూడదని అదేవిధంగా రైతులు గుర్తింపు ఉన్న డీలర్స్ షాపులలో మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయవలసిందిగా కోరడమైనది. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందజేయవలసిందిగా కొరడమైనది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని ఫెర్టిలైజర్ డీలర్స్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది

## ఉపాధ్యాయుడిని సన్మానించిన ఎంఈఓ తేజవాత్ వెంకటేశ్వరరావు




**ములుగు డిసెంబర్ 13 మనవార్త**
ములుగు జిల్లా లోని వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయనిగా విధులు నిర్వహిస్తున్న బొగ్గం కుమార్ బాబును వాజేడు మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు సన్మానించారు. ములుగు జిల్లాలో జరిగిన 52వ సైన్స్ ఫెయిర్ లో వాజేడు జిల్లా. పరిషత్ పాఠశాలకు చెందిన మహేష్ విపత్తు నిర్వహణ అనే అంశంలో (జూనియర్) విభాగంలో మొదటి బహుమతి గెలుచుకొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. మహేష్ కు గైడ్ టీచరుగా ఉండి ప్రోత్సహించిన కుమార్ బాబును వెంకటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. అదేవిధంగా మహేష్ ను అభినందించారు. ఎంఈఓ వెంకటేస్వారరావు రాష్ట్ర స్థాయిలో కూడా చక్కగా రాణించి వాజేడు పాఠశాల పేరును రాష్ట్రవ్యాప్తంగా వినిపించేలా చేయాలని వెంకటేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు,స్వరూప్ సింగ్ రవి,కంచు ప్రభాకర్,రాజ్యలక్ష్మి, రాజేష్, శ్రీరంగం లు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేస్తున్న జర్నలిస్టులు ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు



**వేములవాడ డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జన్మదిన వేడుకలు వేములవాడ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, అధ్యక్షులు మహమ్మద్ రఫీ, భాస్కర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అల్లం నారాయణ ఆయురారోగ్యాలతో విరాజిల్లుతూ జర్నలిస్టు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా రమేష్, కృష్ణారెడ్డి, గంగాధర్, రాజేందర్, హరీష్, ఫహాద్ పాషా,ముషాహిద్, జింక శ్రీధర్, బాలాజీ, నవీన్ ,జునైద్ లతోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




**శంకరపట్నం:డిసెంబర్ 13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. మొలంగూర్ గ్రామంలో మూడు పాఠశాలల కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.. 11,20 లక్షల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మొలంగూర్ గ్రామానికి రూ. 22 లక్షల సిమెంట్ రోడ్లు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్, మండల ఉపాధ్యక్షుడు పెంట సాంబయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కల్లూరి సంతోష్, యూత్ ప్రెసిడెంట్ నాగరాజు, నాయకులు చీకట్ల కుమారస్వామి,కాలేసి రాకేష్,రాయిని రమేష్,గాజుల మహేష్,తుమ్మ వెంకటపతి, మోరే పోచయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రామయ్య విగ్రహానికి నివాళులర్పించిన సుజాతనగర్ సిపిఐ మండల కమిటీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఈ ప్రాంత తొలి తరం కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు అమరజీవి కామ్రేడ్ కొమారి.రామయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా నాయకుల గూడెం గ్రామంలో వారి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన సుజాతనగర్ సిపిఐ మండల కమిటి. లిఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి కామ్రేడ్ భూక్య దస్రు మరియు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు సంయుక్త కార్యదర్శి కొమారి వీర హనుమంతరావుగారు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐపార్టీ మండల నాయకులు బొడ్డు కేశవరావు దండు నాగేశ్వరరావు మండే నాగేశ్వరరావు దండు విశ్వనాథం గారు కొమారి కృష్ణ. దండు సురేష్. దండు వెంకటేష్ భూక్య శ్రీను రాజేష్ చక్రి రవి హరి రాందాస్ తదితర కమ్యూనిస్టు నాయకులు కొమారి రామయ్య కి ఘనంగా నివాళులర్పించడమైనది

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతి, యువకులకు నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో కూడిన ద్విచక్రవాహన లైసెన్స్ మేళా



**–డిసెంబర్ 19వ తేదీ లోపు సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిధిలో పేరు నమోదు చేసుకోగలరు...**
**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్...**
**వేములవాడ, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని యువతీ యువకుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.డ్రైవింగ్ చేసే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటుగా ఇన్సూరెన్స్ చాలా ముఖ్యం అని దాని కోసం జిల్లా పరిధిలోని డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారి కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మెళ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ఆసక్తి గల 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ నెల డిసెంబర్ 19 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ( ఎస్ ఎస్ సి మెమో, ఆధార్ కార్డు ) తో మీ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పేరు నమోదు చేసుకోవాలని, పేరు నమోదు చేసుకున్న వారికి డ్రైవింగ్ టెస్ట్ లు నిర్వహించి,అందులో అర్హత సాధించిన వారికి తదనంతరం లైసెన్స్ లు జారిచేయడం జరుగుతుందన్నారు.

## సీఎం కప్ వాలీబాల్ లో ఆకునూరు విద్యార్థుల జయకేతనం



**– సైదాపూర్: డిసెంబర్ 13(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
మండల స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో ఆకునూర్ విద్యార్థులు జయ కేతనం ఎగుర వేశారు. ఈనెల 10 నుండి 12 వరకు జరిగిన సీఎం కప్ మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో బాలికల విభాగంలో ఆకునూరు ప్రథమ, వెంకటేశ్వర్లపల్లి ద్వితీయ స్థానాలు బాలుర విభాగంలో వెంకటేశ్వర పల్లె ద్వితీయ స్థానాలు సాధించాయి. బాలుర బాలికల విభాగంలో ఆకునూర్ వెంకటేశ్వరపల్లి గ్రామాల తరఫున ఆడిన అందరు విద్యార్థులు ఆకునూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు కావడం గమనార్హం. శుక్రవారం వాలీబాల్ క్రీడలో గెలుపొందిన విద్యార్థులతో పాటు వాలీబాల్ లో జిల్లా స్థాయికి ఇతర క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఫిజికల్ డైరెక్టర్ గిరుమల్ల నిర్మల ఉపాధ్యాయులు హన్మ%శీ%డ్ల భాస్కర్ బైరి సుధాకర్ గోదారి సమ్మయ్య హరియా పిల్లి చిరంజీవి రవీందర్ రెడ్డి రొడ్డ సుజాత తదితరులు అభినందించారు.జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు పదిమంది బాలికలు నలుగురు బాలురు ఎంపిక వాలీబాల్ లో బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆకునూరు విద్యార్థులు పదిమంది పొడిసెట్టి సంజన షేక్ జుబేదా దుబ్బ పూజిత జెల్ల రజిత పెద్ది సాత్విక మండల ప్రగతి బొడిగె లహరి ఎర్రల రక్షిత అంబాల వరలక్ష్మి నెల్లి శ్వేత బాలుర విభాగంలో రాయిశెట్టి రాహుల్ రాయిశెట్టి అరవింద్ ఎర్రల సాయి చరణ్ సొతుకు రాంచరణ్ లు ఎంపికయ్యారు. ఖో ఖో బాలుర విభాగంలో గడ్డం లక్ష్మి చరణ్ బాలికల విభాగంలో కమ్మరవేని కావ్య నెల్లి అక్షయ షేక్ జుబేదా ఎంపికయ్యారు.పాఠశాలకు చెందిన పొడిశెట్టి సంజన షాట్ పుట్ లో ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

## ప్రభుత్వం ఇచ్చే ధాన్యం బోనస్ ను పొందాలంటె ప్రభుత్వం విధించే నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి



**– సొసైటి చైర్మన్ మండె...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 13 (మన వార్తా ప్రతినిధి)**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న లక్ష్మీదేవిపల్లి మండలం లోని అనిశెట్టిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెం చైర్మన్ మండె వీరహనుమంతరావు గ ప్రారంబించారు, ఈ సందర్బంగా రైతులతో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడతూ రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందగలరని తెలియజేసారు, ఇప్పటికే సుజాతనగర్, పెనగడప, రేగళ్ల, చుంచుపల్లి, చాతకొండ మరియు హేమచంద్రపురం మొదలగు ధాన్యం కొనుగొలు కేంద్రాల లో ధాన్యం అమ్మిన రైతులకు సుమారు 82 లక్షల రుపాయలను బోనస్ రూపం లో రైతుల ఖాతలలో జమచేయటం జరిగినది అని తెలియజేసారు, అలాగే ప్రభుత్వ మద్దతు దర గ్రేడ్ కు రూ. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, %ూజుూ% పి నవ్యా, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు పాయం వెంకయ్య, ఉదారి మల్లయ్య, సంగెం శ్రీను, ఇలాసాగరపు వెంకట నర్సయ్య, సంగెం బాస్కర్, ఇలాసారారపు ఉమా, జాల్లారపు లక్ష్మి, అన్నపూర్ణ, జర్పుల లక్ష్మి తదితర రైతులు పాల్గోన్నారు.

## బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా మరియు రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షుగా పోలాస నరేందర్ నియమాకం



**–నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య....**
**వేములవాడ డిసెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ గా, మరియు రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా,రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కౌన్సిల్ నిర్ణయం మేరకు శుక్రవారం రోజున మున్నూరు కాపు సత్రంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య నియామక పత్రాన్ని పోలాస నరేందర్ కి అందజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా ,పట్టణ,మండల,గ్రామాల కమిటీలను వేయు బాధ్యతలను అప్పగించడం జరిగింధని,బీసీల ఐక్యత కొరకు ,బీసీల సంక్షేమం కొరకు,బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా,విద్య,ఉపాధి పరంగా కృషిచేయాలని రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య కోరారు. జనాభా ప్రాతిదికన బీసీల సంక్షేమం కొరకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన పొలాస నరేందర్ ను కొండ దేవయ్య శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ కూలసంఘాల నాయకులు,మారం కుమార్, ఇప్పపూల అజయ్,కొండ కనుకయ్య కాన్సిలర్స్ తో పాటుగా, మైలారము రాము,కూరగాయల కొమురయ్య,ఇళ్ళందుల వెంకటేశం, సిహెచ్ .రామస్వామి గౌడ్, తుపుకారి సత్తయ్య, దువ్వాక గంగాధర్,సాగరం రాజు, ఉయ్యాల భూమయ్య,కనపర్తి సుధాకర్,కుంభం రవీందర్,కత్తురోజు జ్ఞానేశ్వర్,దురిషెట్టి నాగరాజు,కూర రవీందర్ ,మ్యాన రాజేష్, చింతలటానం దేవయ్య,ఉప్పుల భూమయ్య,గోనెల సత్తయ్య గౌడ్,ఎన్నం ఎల్లయ్య,పిట్టల అంజి, ఓన్నారపు దేవయ్య,శ్రీధర్ లతో పాటు పలువురు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలి

**-కలెక్టర్ ప్రావిణ్య....**




**హనన్ వర్తి డిసెంబర్ 13(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సర్వే అధికారులకు ఆదేశించారు. శుక్రవారం హసన్పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాలను పొందుపరచు తీరును సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా సర్వేలో పూర్తిగా సేకరించిన లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని సర్వే అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. దరఖాస్తుదారులు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నట్లయితే అటువంటి దరఖాస్తులను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు వివరాలు యాప్ లో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, 2 బిహెచ్కెనోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, తహసిల్దార్ ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్, ఎంపిఓ కరుణాకర్ రెడ్డి, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు సర్వేను పరిశీలించిన కౌన్సిలర్ బండారి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 13 (మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం పట్టణంలోని 35 వార్డులో ఇందిరమ్మ యాప్ అందుబాటులకు వచ్చిందని ఇల్లు లేని వారికి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు సిబ్బంది చేస్తున్న సర్వేకు ప్రజలంతా సహకరించాలని 35 వార్డు కౌన్సిలర్ బండారి కోరారు ఇందిరమ్మ ఇల్లు కోసం ప్రజా పాలనలో ఆర్జీ పెట్టుకున్నా లబ్ధిదారులకు సమస్యలు ఎదురవుతున్నవని సొంత స్థలం ఉండి రిజిస్ట్రేషన్ లేకపోవడం మరియు 76 జీవో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంతవరకు పట్టాలు రాకపోవడం వల్ల ఇందిరమ్మ ఇళ్ల విషయంలో చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అధికారులు చొరవ తీసుకొని అర్హులైన లబ్ధిదారులు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని బండారి కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగ ధర్ బండారి మరియు వార్డ్ స్పెషల్ ఆఫీసర్ హరికృష్ణ మరియు కమిటీ సభ్యులు అడపా నవీను, రాకేష్, రజిత, రమాదేవి పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీల నియామకం..



**జమ్మికుంట, డిసెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** బిజెపి మండలంలో బూత్ కమిటీలను శుక్రవారం నియమించారు. జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి, తనుగుల, కోరపల్లి, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలలో బిజెపి పోలింగ్ బూత్ కమిటిలను జమ్మికుంట మాజీ జెడ్పిటిసి, బిజెపి నాయకులు శ్రీరాం శ్యామ్, బిజెపి ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, బిజెపి సభ్యత ఇంచార్జి ఆకుల రాజేందర్ , జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దేశం కోసం చేస్తున్న పనితీరును చూసి మరియు రాష్ట్రంలో బిజెపి పనితీరును ప్రజల్లోకి వివరిస్తున్నటువంటి నాయకత్వం ఉన్నందున జమ్మికుంట మండలంలో కార్యకర్తలు ఉత్సాహంగా హుషారుగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపక్కపల్లి142, శనిగరం తిరుపతి కోరపెల్లి ,157 గుడ్ల రాజ్ కుమార్,158 దుగ్యాల రవీందర్ 159 బండారి శ్రీనివాస్వెం కటేశ్వర్ల పల్లె 161 పుట్టాల వెంకటేష్,162 సుంకిసాల శ్రీధర్ రావు లను పోలింగ్ బూత్ ల అధ్యక్ష కార్యదర్శులుగా నియమిస్తూ, నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుల్లూరు ఈశ్వర్ పుట్టాల మల్లేష్, గిరవీణ రంజిత్, రుద్రవరం శివానంద చారి, రాజు, కుమారు, రెంటల మహేందర్, ఎర్రబెల్లి తిరుపతి ,పుల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సమావేశం




**గంభీరావుపేట డిసెంబర్ 13 మన వార్త (ప్రతినిధి )** భారతీయ జనతా పార్టీ గత మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ వి సుభాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి పాల్గొని సంస్థ గత ఎన్నికలు పార్టీ ఆదేశాల మేరకు పూర్తి చేయాలని స్థానిక సంస్థ ఎన్నికలలో అత్యధికంగా గెలుపొందేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మల్లారెడ్డి సంతోష్ రెడ్డి మండల అధ్యక్షుడు గంట అశోక్ ప్రసాద్ రెడ్డి పత్తి స్వామి రాజు గౌడ్ రమేష్ రాజిరెడ్డి సర్వోత్తమ్ నాగరాజు రవీందర్ సత్యనారాయణ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అది శ్రీనివాస్



**వేములవాడ డిసెంబర్ 13 మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కామెంట్స్15ఏండ్ల క్రితమే రమేష్ బాబు దేశ పౌరుడు కాదని నేను చెప్పిందే నిజమైంది. గత 15ఏండ్లుగా నాతో పాటు నడిచి నాకు అండగా నిలిచిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నియోజకవర్గ ప్రజలకు, ఆనాటి సిఎం రాజశేఖర్ రెడ్డి, ఈనాటి సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రులు రత్నాకర్ రావు, జీవన్ రెడ్డిలతో పాటు కేంద్ర మంత్రులకు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు. నేను చేసిన 15 ఏళ్ల ధర్మ పోరాటంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరితో పాటు నేను చేసిన ప్రతి కార్యక్రమాన్ని ప్రపంచానికి తెలియజేసిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు. నాకు తెలిసి ప్రపంచ చరిత్రలోనే ఇలాంటి కేసు నమోదు కాలేదు. రమేష్ బాబుది లా మేకర్ చరిత్ర కాదు లా బ్రేకర్ చరిత్ర. ఇంత జరిగినా తీర్పు హేతుబద్దంగా లేదు నన్ను నిరాశపరిచిందని రమేష్ బాబు అంటున్నాడు, నేను ముమ్మాటికి భారతదేశ పౌరుడిని అని అంటున్నాడు ఇప్పటికీ 45 సార్లు రమేష్ బాబు జర్మనీ పౌరుడని నిరూపించబడింది అయినప్పటికీ ఇంకా ఆయనకు బుకాయింపు ఎందుకో రమేష్ బాబు భారతదేశాన్ని మోసం చేస్తున్నారు తప్పితే జర్మనీ కాదు నేను చేసిన పోరాటం వల్ల 2013లో రమేష్‌బాబు భారతదేశ పౌరసత్వం తీసుకున్నాడు రమేష్ ఏనాడు పౌరసత్వం తీసుకున్నాడో ఆనాడే నేను నైతికంగా గెలిచాను. రమేష్ బాబు జర్మనీని ప్రేమిస్తూ భారతదేశాన్ని నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నాడు. రమేష్ బాబు జర్మనీ పౌరుడైనని కేంద్ర హోంశాఖ మూడుసార్లు చెప్పింది అయినప్పటికీ నేను ఎలా బ్రతికేది అంటే నీకు జర్మనీలో పౌరసత్వం ఉన్నది నిజం కదా అని అడిగింది. 15 ఏళ్లుగా తనకు అన్యాయం జరిగిందని కోర్టు చెప్పిన మాట నిజం కాదా. తండ్రి చాటు బిడ్డగా నియోజవర్గ ప్రజలను మోసం చేసి గెలిచిన వ్యక్తి రమేష్ బాబు. అదే 2009లో కేవలం 1800 ఓట్ల తేడాతో ఓడిపోయిన నేను ఆనాడే గెలిచుంటే ఈరోజు పరిస్థితి ఎలా ఉండేదో నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలి. నేను గెలిచిన, ఓడిన నియోజకవర్గ ప్రజల కష్టాల్లో పాలుపంచుకున్న మాట నిజం కాదా. రమేష్ బాబు స్వార్థం వల్ల నియోజకవర్గ ప్రజలకు ఎంత అన్యాయం జరిగిందో చూస్తున్నారు కదా. బహుషా ప్రపంచంలో ఇలాంటి కేసు ఎక్కడ ఉండకపోవచ్చు. ఈ తీర్పు వలన దేశంలో ఇలాంటి తప్పు చేయడానికి భయపడతారు. గత 15 ఏండ్ల నా సుదీర్ఘ పోరాటంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ మరొకసారికి అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## క్రిస్మస్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి

**-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**



**హనుమకొండ జిల్లా డిసెంబర్ 13(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024 క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని శుక్రవారం హనుమకొండ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవ పాస్టర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించు కోవాలన్నారు. క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు. అనంతరం పాస్టర్స్ మత ప్రబోధకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్ రెడ్డి, పాస్టర్ ఐజాక్ హనుమకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్ లు, క్రైస్తవ పాస్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంజుగుల గ్రామంలో విజ్ఞాన సదస్సు



**డిసెంబర్ 13 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాల యు పి ఎస్ పాఠశాలకు విజ్ఞాన ప్రదర్శన సైన్స్ ఫేర్ లో జిల్లా స్థాయి లో ద్వితీయ బహుమతి సెకండ్ ప్రైజ్ జిల్లా విద్యాశాఖ అధికారి రవికుమార్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులు సిబ్బంది బహుమతిని అందుకోవడం జరిగింది. ద్వితీయ బహుమతి రావడం కోసం కృషి చేసినపాఠశాలప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్, ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం మరియు శివకుమార్ కి కృతజ్ఞతలు మరియు ఈ కార్యక్రమములో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామీణ పఠం తో రైతులకు అవగాహన..




**జమ్మికుంట, డిసెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లోని కమిటీ హాల్ వద్ద గ్రామీణ పఠం వేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ పఠంలో కాలగమణ పట్టిక,గ్రామం చిత్రం వంటి పలు చిత్రాలను రంగులతో చిత్రీకరించి వాటిగురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్,కౌన్సిలర్ శ్రీలత పాల్గొని విద్యార్థులను అభినందించారు. మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ నర్స్ విషయంపై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో విశ్వహిందూ పరిషత్ సభ్యులు



**జగిత్యాల ,డిసెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాలలో గురువారం రోజున జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్నటువంటి హెడ్ నర్స్ మరియు సిస్టర్స్ యేసు పాటలు పెట్టుకుని డాన్సులు కోలాటం చేయడం జరిగింది వారి యొక్క ఉద్యోగ విధి నిర్వహణ మరిచి ప్రార్థన చేయడం ఆ ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు వ్యాధిగ్రస్తులకు ఇబ్బంది కలిగే విధంగా అరవడం ఇలా డ్యూటీలో ఉండి కూడా ఇలా చేయడం తగదు అని ఈ విధంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకువాలి అని ఈరోజు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆధారాలతో ఫోటోలతో వీడియోలతో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షులు జిట్టవేని అరుణ్ కుమార్ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ నగర ఉపాధ్యక్షులు తౌటు రామచంద్రం కార్యదర్శి అడ్లగట్ట పరంధాం పాల్గొన్నారు

## నర్మల గ్రామంలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**గంభీరావుపేట డిసెంబర్ 13 మన వార్త (ప్రతినిధి )** నర్మల గ్రామ శివారులో ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నర్మాల గ్రామానికి చెందిన నాయిని పరుశరాములు మల్లయ్య వ: 40 సంవత్సరాలు, గొర్రె కిషోర్ నరసయ్య వబీ35, లను అరెస్టు చేసి వారి యొక్క ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్ కు తరలించాము, ఇసుక అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని, గంభిరావుపేట గారు పత్రిక ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరం..



**డిసెంబర్ 13 మన వార్త ప్రతినిధి**
**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**
ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మన ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు గ్రామానికి చెందిన పలువురికి ఈరోజు సీఎంఆర్ చెక్కులు తన క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొకురి ప్రభాకర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించుకొని హాస్పిటల్ బిల్స్ ప్రభుత్వానికి ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వం వారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన చెక్కులను ఈరోజు అందించ డం జరిగింది కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి యాదయ్య రాంపూర్ మాజీ ఎంపిటిసి టి. వెంకటయ్య వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు టి విష్ణు గౌడ్ నాయకులు కృష్ణారెడ్డి, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఆర్పీలు ముందస్తు అరెస్టు..



**జమ్మికుంట, డిసెంబర్ 13( మన వార్త (ప్రతినిధి):**
మహిళా సంఘం మున్సిపల్ ఆర్పి లను పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత, ఆదేశాల మేరకు శుక్రవారం రోజున హైదరాబాదులోని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. మహిళా సంఘాల ఆర్ పి లు సభ్యులు 30 మందితో కలిసి ముట్టడికి బయలుదేరే సమయంలో జమ్మికుంట పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహిళా సంఘాల ఆర్పీలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై మధ్యాహ్నం 12 గంటలకు వదిలిపెట్టారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్పీలు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా చాలీచాలని జీతంతో 12 గంటలు పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మా కష్టాన్ని ఎవరు గుర్తించడం లేదని గత ఏడు నెలలుగా మాకు జీతాలు రాలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని గమనించి మాకు కనీసం వేతనం 20 వేలు కల్పించాలని కోరారు.వేతనంతోపాటు ఉద్యోగ భద్రతపై ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్, ఐడి కార్డులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ఆర్పీలమంతా ఏకమై నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు టీ .దేవేంద్ర, పి రజిత, కే రజిత, అభేదాభాను,కే విజయలక్ష్మి, కే లత, ఎండి అర్షియా అంజుమ్, కే శారద, పి ఉమాదేవిలతో మహిళా ఆర్పీలు పాల్గొన్నారు.

## గ్రామ ముఖ చిత్రం ద్వారా రైతులకు అవగాహన..



**జమ్మికుంట డిసెంబర్ 13(మన వార్త ప్రతినిధి):**
గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు శుక్రవారం గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పిఆర్ఎ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట రైతు వేదిక లో గ్రామ ముఖ చిత్రం ద్వారా రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం ద్వారా ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం , సంపద ర్యాంకింగ్, కాలక్రమం, చపాతి పటం,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణ కు ఆచరిస్తున్న అంశాలపై అవగాహనా కలిపించారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోకుండా ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే.వి.కె శాస్త్రవేత్తలు మహేష్ , అశోక్ , విష్ణు వ్యవసాయ విద్యార్థినిలు వాసవి, ప్రవళిక,మౌనిక,నవ్య, నిషితా,పావని,ప్రగతి, సాత్విక పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**డిసెంబర్ 13 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈరోజు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మరియు కల్వకుర్తి మాజి సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ చేతుల మీదగా మార్చల గ్రామానికి చెందిన బత్తుల రామకృష్ణ కి సీఎంఆర్ఎఫ్ చెక్కు 8500/- రూపాయల చెక్కు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి. చిన్న రాంరెడ్డి. ఆశాదిప్ రెడ్డి. గణేష్. రమణ తదితరులు ఉన్నారు.

## ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు



**-మానకొండూర్ ఎమ్మెల్యే: డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ..**
**శంకరపట్నం:డిసెంబర్ 13 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,చెక్కులు 22 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇంటిని నిర్మించి పేదలకు పంచలేదని ఒక్క రేషన్ కార్డు,ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే ఆర్టీసీ బస్సులల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 లకే గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ,రూ. 500 బోనస్ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని త్వరలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసినప్పటికీ ప్రతిపక్ష పార్టీల నేతలు కళ్ళు మూసుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం, ఎంపీఓ ప్రభాకర్,ఆర్ ఐ బాలకిషన్, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, మానకొండూర్ నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎండి షారుక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్, వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టి ఆనంద రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఇల్లంతకుంట డిసెంబర్: 13 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టి ఆనంద రెడ్డి తల్లి ఇటీవల మరణించగా శుక్రవారం మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి,తాజా మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణా రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ...



**శంకరపట్నం:డిసెంబర్ 13 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 నూతన సంవత్సర పాఠశాల క్యాలెండర్ ను మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల పేరుతో క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు దాతల సహకారం, ప్రోత్సాహకం అవసరమని ఆయన అన్నారు. వచ్చే విద్య సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మరింతగా పెంచడానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇప్పటినుంచే పలు కార్యక్రమాలను, ఒక ప్రణాళికను రూపొందించుకున్నట్లుగా ప్రధానోపాధ్యాయురాలు నీరజ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు యువకులు తల్లిదండ్రులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు..



**జమ్మికుంట, డిసెంబర్ 13( మన వార్త ప్రతినిధి)**
మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పట్టణ సీఐ వరంగంటి రవి హెచ్చరించారు. జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా సమీపంలోని సిఐ పోలీస్ సిబ్బందితో కలసి డ్రంక్ అండ్ డ్రైవ్,వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా,త్రిబుల్ రైడింగ్ చేసినా,వాహనాలకు సంబందించిన సరైన పత్రాలు లేకపోయినా,మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టప్రకారం చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి...



**-మాజీ సర్పంచ్ అర్కుటి విజయలక్ష్మి మల్లేశం.**
**ఇల్లంతకుంట డిసెంబర్: 13 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గురువారం రోజున సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలలో భాగంగా గాలిపల్లి జట్లు కబడ్డీ,వాలీబాల్ ప్రథమ స్థానంలో నిలిచాయని అభినందించారు. ఈ సందర్భంగా యువత చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని గాలిపల్లి మాజీ సర్పంచ్ అర్కూటి విజయలక్ష్మి-మల్లేశం అన్నారు. శుక్రవారం గాలిపల్లి పాఠశాలలో విజేతకులకు బహుమతులతో పాటు రూ. 5వేల రూపాయలు పారితోసికం మాజీ సర్పంచ్ అందజేశారు. క్రీడలు శరీర దృఢత్వని మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఈతరం యువజన సంఘం వ్యవస్థాపకులు ఎంద్ర నారాయణ అన్నారు.

## కొల్గుర్ గ్రామంలో రోడ్డు మూల మలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు




**గజ్వేల్ డిసెంబర్ 13(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో ప్రధాన రహదారి మూలమలుపు వద్ద వాహనదారులకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి ఈ విషయాన్ని గజ్వేల్ సిఐ సైదా దృష్టికి గ్రామస్థులు తీసుకువెళ్ళారు శుక్రవారం కోల్గుర్ గ్రామాన్ని సందర్శించి మూలమలుపు రోడ్డు పక్కన ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేపించి రేడియం స్టిక్కర్లు వేయించారు ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ వాహనదారులు గ్రామంలో రోడ్డు మూలమాలపై జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు, కాగా మా విన్నపం విన్న సైదా మా గ్రామానికి వచ్చి మాకు సహాయ సహకారాలు అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మొక్కలు నాటండి..పర్యావరణాన్ని పరిరక్షించండి..



**-వేములవాడ రాజన్నాలయ ఏ.ఈ.ఓ. : శ్రవణ్ కుమార్-హిమబిందు..**
**వేములవాడ డిసెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయ ఏ.ఈ.ఓ. శ్రవణ్ కుమార్-హిమబిందు దంపతులు వారి పెళ్లిరోజును పురస్కరించుకొని శుక్రవారం వారి ఇంటి పరిసరాల్లో మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వారి పెళ్లిరోజు సందర్భంగా ఆలయ సిబ్బంది, పట్టణ ప్రముఖులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.